## క్లుప్తంగా

### మాజీ ఎంపీ వర్ధంతి



జక్రాన్‌పల్లి: కేశ్‌పల్లిలో దివంగత మాజీ ఎంపీ గడ్డం గంగారెడ్డి వర్ధంతిని సన్నిహితులు, గ్రామస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎంపీగా గంగారెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఎంపీగా జిల్లాలో బీడీ కార్మికుల కోసం పీఎఫ్ కార్యాలయాన్ని స్థాపించి వారి అభివృద్ధికి కృషి చేశారని పలువురు పేర్కొన్నారు. సుదర్శన్‌రావు, రవి, తదితరులు పాల్గొన్నారు.

### రాజకళకు డాక్టరేట్



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ వృక్షశాస్త్ర(బోటనీ) విభాగంలో పరిశోధకురాలు రాధారపు రాజకళ డాక్టరేట్ సాధించారు. తెయూ బోటనీ అధ్యాపకులు అలీం ఖాన్ పర్యవేక్షణలో 'ఎఫెక్ట్ ఆఫ్ బ్రాసినోస్టిరాయిడ్స్ ఆన్ గ్రోత్ అండ్ మెటాబాలిజం ఆఫ్ సోలానం నైగ్రమ్ అండ్ ఇన్ సెమి-అరిడ్‌ట్రోపిక్స్ ఆఫ్ నిజామాబాద్' అనే అంశంపై రాజకళ పరిశోధన గ్రంథం సమర్పించారు. సోమవారం తెయూలో జరిగిన వైవా కార్యక్రమానికి మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ(హైదరాబాద్) ప్రొఫెసర్ షేక్ మక్బుల్ అహ్మద్ ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్‌గా వ్యవహించారు. పరిశోధకురాలిని పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. వర్సిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ విద్యావర్ధిని, సైన్స్ డీన్, ప్రిన్సిపాల్ సీహెచ్ ఆరతి, హెచ్‌వోడీ అరుణ పాల్గొన్నారు.

### జియో అటెండెన్స్ అమలు చేయాలి

సుభాష్‌నగర్: నాగారం డైట్ కళాశాలలో బోధన, బోధనేతర సిబ్బందికి జియో అటెండెన్స్ అమలు చేయాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి కర్క గణేష్ మాట్లాడుతూ.. డైట్ కళాశాలలో సిబ్బంది సమయ పాలన పాటించడంలేదన్నారు. రిటైర్డ్ అయిన వారితో బోధన చేయిస్తున్నారని, ఉద్యోగాల భర్తీకి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మౌలిక వసతులు కల్పించాలని, లేకుంటే పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. మహిపాల్, సలీం, సందీప్ పాల్గొన్నారు.

### కబ్జాదారులపై చర్యలు

సుభాష్‌నగర్: బోధన్‌పట్టణం రాకాసిపేట్‌లోని కోయల్‌కార్ జీలోజికి చెందిన 19 గుంటల వ్యవసాయ భూమిని కబ్జా చేశారని, వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని వైఎస్‌ఆర్‌టీపీ అర్బన్ ఇన్‌చార్జి బుస్సాపూర్ శంకర్ కలెక్టర్‌ను ప్రజావాణిలో కలిసి వినతిపత్రం అందజేశారు. జీలోజికి చెందిన భూమిని ఆర్డీవో అక్రమంగా వేరే వారికి కట్టబెట్టారని, కొంతకాలంగా కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నా.. పట్టించుకోవడం లేదని శంకర్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. బాధితుడికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. నాయకులు మోహన్ నాయక్, ఇస్మాయిల్ ఖాన్, ప్రవీణ్, చంద్రక్రాంత్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



జక్రాన్‌పల్లి: మండల కేంద్రానికి చెందిన నడ్కుడ స్వప్నకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.11 వేల చెక్కును మాజీ సర్పంచ్ కాట్‌పల్లి నర్సారెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ వీజీగౌడ్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైనట్లు ఆయన తెలిపారు.

### వరంగల్ సభకు తరలిన జిల్లా విద్యుత్ ఉద్యోగులు



నిజామాబాద్‌నాగారం: విద్యుత్ జేఏసీ ఆధ్వర్యంలో వరంగల్‌లో తలపెట్టిన విద్యుత్ ఉద్యోగ సన్నాహక సమావేశానికి జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. సోమవారం జిల్లా విద్యుత్ జేఏసీ ప్రతినిధులు రఘునందన్, పూదరి గంగాధర్‌ల ఆధ్వర్యంలో వాహనాల్లో తరలి వెళ్లారు. వేతన సవరణ-2022, ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్(1999-2004), ఆర్టిజన్ కార్మికుల సమస్యల సాధన కోసం సభ నిర్వహించనున్నారు.

# కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలి



నిరసన దీక్షలో మాట్లాడుతున్న బీజేపీ నేత ధన్‌పాల్ సూర్యనారాయణ



డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న బీజేపీ నేత కులాచారి దినేష్ కుమార్

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ
- బీజేపీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు

సుభాష్‌నగర్: టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ మంత్రి కేటీఆర్‌ను వెంటనే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో బీజేపీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పాలనపై చిత్తశుద్ధి లేని మంత్రులు, ఎమ్మెల్యేలు వెంటనే గద్దె దిగాలన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగాల కోసం పోటీ పడుతుంటే.. నోటిఫికేషన్లు ఇవ్వకుండా.. ఇచ్చినా పేపర్లను లీక్ చేస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. పేపర్ లీకేజీ విషయంలో బాధ్యులైన వారిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సిట్ విచారణ పేరుతో నయీం కేసు పక్కదారి పట్టించినట్టే, టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రం లీకేజీ కేసు కూడా నీరుగార్చేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతుందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇప్పటివరకూ మాట్లాడిన పాపానపోలేదని, లిక్కర్ కేసు మీద ఉన్న శ్రద్ధ నిరుద్యోగుల మీద లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఏ విధంగా కొనసాగిందో..అలాగే నిరుద్యోగులతో కలిసి బీజేపీ మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతుందన్నారు. పరీక్షలకు సన్నద్ధమైన అభ్యర్థులకు రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీజేపీ కార్పొరేటర్లు లక్ష్మీనారాయణ, పంచరెడ్డి లింగం, మాస్టర్ శంకర్, సుక్క మధు, మెట్టు విజయ్, ఎర్రం సుధీర్, గోపిడి వినోద్, ఇప్పకాయల కిషోర్, సందగిరి రాజశేఖర్ రెడ్డి, పంచరెడ్డి శ్రీధర్, మీసేవ శ్రీనివాస్, శివ ప్రసాద్, పుట్ట వీరేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నీళ్లు కేసీఆర్ ఫాంహౌస్‌కు.. నిధులు ఆయన కుటుంబానికి..

డిచ్‌పల్లి: మంత్రి కేటీఆర్‌ను మంత్రి మండలి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కులాచారి దినేష్ కుమార్ డిమాండ్ చేశారు. డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం 'నిరసన దీక్ష' నిర్వహించారు. ఈ సందర్భంగా దినేష్‌కుమార్ మాట్లాడుతూ.. నీళ్లు నిధులు, నియామకాల పేరుతో సీఎం కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. నీళ్లు ఆయన ఫాంహౌస్‌కు, నిధులు, నియామకాలు ఆయన కుటుంబానికి దక్కించుకుని యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. రాక్షస పాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్‌ను వచ్చే ఎన్నికల్లో ప్రజలు సాగనంపాలని కోరారు. వివిధ మండలాల బీజేపీ అధ్యక్షులు వెంకటరమణ, నాయిడి రాజన్న, జగన్, శ్రీనివాస్‌గౌడ్, రవి, రూరల్ అసెంబ్లీ కన్వీనర్ పద్మారెడ్డి పాల్గొన్నారు.

# పేపర్ లీకేజీ ప్రతిపక్షాల కుట్ర



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వీజీ గౌడ్

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని చూరగొంటున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కుట్రకు పాల్పడ్డాయని ఎమ్మెల్సీ వి.గంగాధర్ గౌడ్ ఆరోపించారు. సోమవారం మెంట్రాజ్‌పల్లిలో ఆయన మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీ రాజ్యాంగబద్ధ సంస్థ అని, అది చేపట్టే ఉద్యోగ నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వ జోక్యం ఉండదన్నారు. ఇవన్నీ తెలిసి కూడా రేవంత్‌రెడ్డి, బండి సంజయ్‌లు మంత్రి కేటీఆర్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేయడం విడ్డూరమన్నారు. పేపర్ లీకేజీ విషయం బయటకు రాగానే సీఎం కేసీఆర్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి, నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, పరీక్షలు మళ్లీ నిర్వహించాలని అధికారులను ఆదేశించారని గుర్తుచేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు దాసరి లక్ష్మీనర్సయ్య, ఒడ్డెం నర్సయ్య, నీరడి పద్మారావు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



మెంట్రాజ్‌పల్లిలో గౌడసంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న వీజీ గౌడ్

డిచ్‌పల్లి: భారత రాష్ట్ర సమితితోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని, ప్రజలు సీఎం కేసీఆర్‌ను, పార్టీని ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ వి.గంగాధర్ గౌడ్ కోరారు. మెంట్రాజ్‌పల్లిలో అసంపూర్తిగా మిగిలిన గ్రామ కల్యాణ మండపం నిర్మాణ పనులతో పాటు గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. నిర్మాణ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాజలింగం, వీడీసీ సభ్యులు, సొసైటీ వైస్ చైర్మన్ బోధునం నవీన్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సీసీటీవీలకు మార్కెట్‌లో మంచి డిమాండ్



సీసీ టీవీ కెమెరా ఇన్‌స్టాలేషన్ శిక్షణను ప్రారంభిస్తున్న డిచ్‌పల్లి సీఐ మోహన్

డిచ్‌పల్లి: ప్రస్తుతం నగరం, పట్టణం, గ్రామాలు అనే తేడా లేకుండా సీసీ టీవీ కెమెరాలకు మంచి డిమాండ్ ఉందని డిచ్‌పల్లి సీఐ డి.మోహన్ అన్నారు. డిచ్‌పల్లి ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ(ఆర్‌ఎస్‌ఈటీఐ) ఆధ్వర్యంలో చేపట్టిన సీసీ టీవీ కెమెరా ఇన్‌స్టాలేషన్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం సీఐ మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క సీసీ టీవీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. శాంతి భద్రతల అంశంలో, ఏదైనా ఘటన జరిగినప్పుడు నిందితులను గుర్తించడంలో సీసీటీవీ కెమెరా ఫుటేజీ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. నిరుద్యోగులు శిక్షణను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని సీఐ సూచించారు. అనంతరం సంస్థ ఆవరణలో సీఐ మోహన్‌తో పాటు ఎస్సై గణేష్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది రామకృష్ణ, రంజిత్, నవీన్, రఘుదీప్ పాల్గొన్నారు.

# అవార్డులు బాధ్యతను పెంచుతాయి



జమీల్ అహ్మద్‌ను అభినందిస్తున్న వీసీ రవీందర్

తెయూ(డిచ్‌పల్లి): అధ్యాపకులకు ఇచ్చే అవార్డులు వారి బాధ్యతను మరింత పెంచుతాయని తెలంగాణ యూనివర్సిటీ వీసీ రవీందర్ అన్నారు. ఇటీవల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో వర్సిటీ హిందీ విభాగం, నాగఫణి పత్రిక(డెహ్రాడూన్, ఉత్తరాఖండ్) సంయుక్త ఆధ్వర్యంలో 'హిందీ సాహిత్యమే అస్మిత మూలక్ విమర్ష్ వివిధ్ ఆయామ్' అనే అంశంపై నిర్వహించిన జాతీయ సెమినార్‌లో తెయూ హిందీ అధ్యాపకుడు ఎండీ జమీల్ అహ్మద్ పాల్గొన్నారు. ఆయన 'నాందేవ్ డసాల్ రాష్ట్రీయ దళిత సాహిత్య సమ్మాన్' జాతీయ అవార్డును అందుకున్నారు. సోమవారం తనను కలిసిన జమీల్‌ను వీసీ ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి అవార్డులు యూనివర్సిటీ న్యాక్‌లో మంచి గ్రేడ్ సాధించడానికి, అధ్యాపకుల పదోన్నతులకు ఉపయోగపడతాయని వీసీ అన్నారు. జమీల్ అహ్మద్ మాట్లాడుతూ... హిందీ భాషలో దళిత సాహిత్య అభివృద్ధికి చేసిన పరిశోధనలకు గాను ఈ అవార్డ్ లభించడం ఆనందంగా ఉందన్నారు.

# చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి



టీచర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు, అధ్యాపకులతో తెయూ వీసీ రవీందర్

తెయూ(డిచ్‌పల్లి): విద్యార్థులు చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని అప్పుడే సమాజంపై అవగాహన ఏర్పడుతుందని తెలంగాణ యూనివర్సిటీ వీసీ రవీందర్ సూచించారు. తెయూ ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో సోమవారం 'సర్వే ఆఫ్ యూత్ నాట్ ఇన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ ఆర్ రెగ్యులర్ ఎంప్లాయ్‌మెంట్' అనే అంశంపై నిర్వహించిన ఒక రోజు వర్క్‌షాప్‌లో వీసీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజ సేవకు, దేశ అభివృద్ధికి ఎన్‌ఎస్‌ఎస్ దారి చూపుతుందన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న వారిని వీసీ అభినందించారు. ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సీహెచ్ ఆరతి పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఉచిత కోచింగ్



మాట్లాడుతున్న కాలేజీ చైర్మన్ అబ్దుల్ ఖదీర్

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు షాహీన్ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు షాహీన్ జూనియర్ కాలేజీ చైర్మన్ డాక్టర్ అబ్దుల్ ఖదీర్ సాహెబ్ తెలిపారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. నగరంలోని ఖిల్లా రోడ్‌లో ఉన్న షాహీన్ జూనియర్ కాలేజ్‌లో నేటి నుంచి ఉచిత కోచింగ్ తరగతులు ఉంటాయన్నారు. మా కళాశాల ఆధ్వర్యంలో పదవ తరగతి పూర్తి చేసుకుని ఇంటర్మీడియట్ చదువుకోవాలనుకునే బైపీసీ, ఎంపీసీ విద్యార్థుల కోసం ఉచిత కోచింగ్ ఉంటుందన్నారు. కళాశాల అధ్యాపకులు ఖుద్దుస్, జావిద్‌బేగ్, నిజామొద్దీన్, వాసిం, జాబీర్ తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన జగదాంబ మాత వార్షికోత్సవాలు



జగదాంబ మాత ఉత్సవాలలో పాల్గొన్న గిరిజనులు



శంభునిగుడిలో కల్యాణం జరిపిస్తున్న పండితులు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం మల్కాపూర్(ఎం) తండాలో జగదాంబ మాత 26వ వార్షికోత్సవాలు ఘనంగా మొదలయ్యాయి. ప్రతి సంవత్సరం జగదాంబ మాత, బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్ మహరాజ్‌ల మందిరంలో ఉగాది మహోత్సవాన్ని గిరిజన భక్తులు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారు. వార్షికోత్సవాల్లో భాగంగా సోమవారం జగదాంబ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. నేటి రాత్రి 8 గంటలకు మహారాష్ట్రలోని బాబుసింగ్ మహరాజ్(పొరదేవి) ఆలయానికి రానున్నారు. ఈ సందర్భంగా గిరిజన భక్తులకు ప్రవచనాలు చేస్తారు. రేపు ఆలయంలో భోగ్‌భండార్ నిర్వహిస్తామని ఆలయ కమిటి చైర్మన్ బానోత్ కిషన్‌నాయక్ తెలిపారు.

**సేవాలాల్ మహరాజ్ ఆలయంలో పూజలు**

మోపాల్(నిజామాబాద్‌రూరల్): కులాస్‌పూర్ తండాలోగల సేవాలాల్ మహరాజ్ ఆలయంలో గిరిజనుల ఆరాధ్యదైవం రామారావు మహరాజ్ అన్న కుమారుడు శేఖర్ మహరాజ్ సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా భక్తులనుద్దేశించి శేఖర్ మహరాజ్ ఉపదేశం ఇచ్చారు. ఆలయాల్లో ప్రతి మంగళవారం పూజలు చేయాలని, మద్యం, గుడుంబాకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం భక్తులు పాదపూజ చేసుకున్నారు. కార్యక్రమంలో గుడి చైర్మన్ భీంసింగ్, వైస్ చైర్మన్ మూడ్ రవి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

**శివ పార్వతుల కల్యాణ మహోత్సవం**

నిజామాబాద్ సిటీ: మాస శివరాత్రి సందర్భంగా నగరంలోని శంభులింగేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం రాత్రి శివపార్వతిల కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. వేదపండితుడు వేలేటి పశుపతి శర్మ ఆధ్వర్యంలో జరిగిన శివపార్వతిల కల్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ మల్కాయి మహేందర్, ఈవో శ్రీరాం పాల్గొన్నారు.

### విద్యతో బంగారు భవిష్యత్తు




నిజామాబాద్‌అర్బన్: విద్య వల్ల బంగారు భవిష్యత్తు ఉంటుందని నగర మేయర్ నీతుకిరణ్ అన్నారు. సోమవారం నగరంలో రవి పబ్లిక్ పాఠశాల వార్షికోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొని మేయర్ మాట్లాడారు. విద్యార్థులకు ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యా బోధన జరిగితే ఎంతో మేలు ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ శ్యాం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ముగిసిన తైబజార్, మటన్, బీఫ్ వేలం పాట



నిజామాబాద్‌నాగారం: మున్సిపాలిటీ పరిధిలో ప్రతి సంవత్సరం తై బజార్, మటన్, బీఫ్‌లకు సంబంధించి వేలం నిర్వహిస్తారు. సోమవారం డిప్యూటీ కమిషనర్ అలీం, ఆర్‌ఐ నరేందర్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. బీఫ్‌కు నాలుగు దరఖాస్తులు రాగా..రూ. 20లక్షల 20వేలకు ఇమ్రాన్ ఖురేషి అనే వ్యక్తి దక్కించుకున్నారు. మటన్‌కు సంబంధించి కేవలం రెండు దరఖాస్తులు వచ్చాయి. గత ఏడాది రూ. 5 లక్షలు రాగా, ఈ ఏడాది రూ.5 లక్షల 70 వేల ఆదాయం వచ్చింది. తై బజార్‌కు 6 దరఖాస్తులు రాగా.. రూ.44 లక్షలకు రాజేష్ అనే వ్యక్తి వేలంలో దక్కించుకున్నారు

### పరామర్శ



సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాల్లో పలువురు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రేకుల్‌పల్లి భూపతిరెడ్డి సోమవారం పరామర్శించారు. ముషీర్‌నగర్‌లో ఈశ్వర్, ముంగులాల్, మెట్టుమర్రితాండలో బాల్‌సింగ్, రావుట్లలో సామేల్‌ను ఆయన పరామర్శించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రవి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎర్రన్న ఉన్నారు. .

### నీట్‌లో ర్యాంకు.. విద్యార్థికి సన్మానం



వైద్య విద్యార్థి నితీష్‌ను సన్మానిస్తున్న తెలంగాణ గంగపుత్ర సంఘం నాయకులు

నిజామాబాద్‌నాగారం: నీట్‌లో 3,335 ఉత్తమ ర్యాంకు సాధించిన జిల్లాకు చెందిన మాడవేడి నితీష్ కుమార్‌ను తెలంగాణా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఖలీల్‌వాడిలోని కార్యాలయంలో సోమవారం ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షుడు డాక్టర్ నీలి రాంచందర్ మాట్లాడుతూ.. జాతీయ ర్యాంకుల ఆధారంగా కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ త్వరలో తెలంగాణ రాష్ట్ర స్థాయి ర్యాంకులను ప్రకటించనుందని తెలిపారు. ఇందులో నితీష్‌కు రాష్ట్ర స్థాయిలో 300 ర్యాంకు వరకు వచ్చే అవకాశం ఉందన్నారు. నితీష్‌ను తమ సంఘం గతంలో టెన్త్, ఇంటర్మీడియట్‌లో ఉత్తమ మార్కులు సాధించినందుకు ప్రతిభా పురస్కారంతో సత్కరించిందని గుర్తు చేశారు.నితీష్ తండ్రి సీనియర్ జర్నలిస్టు కాగా తల్లి శోభారాణి రేషన్ షాపు డీలర్‌గా పనిచేస్తున్నారు. తెలంగాణ గంగపుత్ర సంఘం కోశాధికారి శాస్త్రి శంకర్, సంయుక్త కార్యదర్శి సీహెచ్ శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 59,100 | వెండి (కిలో) | 70,500 |
| 22 క్యారెట్స్ | 54,485 | - నిజామాబాద్ బిజినెస్ | |

### కూరగాయల ధరలు (రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 10 | 20 | క్యాప్సికం | 30 | 50 |
| బెండకాయ | 50 | 70 | గాజరుగడ్డ | 15 | 30 |
| బీరకాయ | 40 | 60 | పచ్చిమిర్చి | 30 | 50 |
| దొండకాయ | 30 | 50 | దోసకాయ | 15 | 30 |
| బీర్నీసుకాయ | 50 | 70 | ఆలుగడ్డ | 15 | 30 |
| కాకరకాయ | 40 | 60 | గోబిగడ్డ | 10 | 20 |
| వంకాయ | 10 | 20 | గోబిపువ్వు | 15 | 30 |
| పాలకూర | 15 | 30 | బీట్‌రూట్ | 20 | 40 |
| మెంతికూర | 20 | 40 | గోరు చిక్కుడు | 40 | 60 |
| కొత్తిమీర | 15 | 30 | చిక్కుడుకాయ | 40 | 60 |
| పుదీనా | 20 | 40 | | | |

- ఇందూరు

### మాంసం ధరలు (రూ.)

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్స్‌డ్ | 220 |
| | | లైవ్ | 180 |
| స్కిన్‌లెస్ | 260 | మటన్ | 750 |

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్-1- షాజమ్ ఫ్యూరీ ఆఫ్ ది గాడ్స్ (ఇంగ్లీష్)-10.45
బలగం -1.20 7.45
కబ్జా-4.30,10.30

స్క్రీన్-2- కబ్జా-10.30 ,7.20
పాలానా అబ్బాయి పాలానా అమ్మాయి- 1.30 ,10.40
సార్-4.40

స్క్రీన్-3- పాలానా అబ్బాయి పాలానా అమ్మాయి-10.35,7.40
షాజమ్ ఫ్యూరీ ఆఫ్ ది గాడ్స్ (ఇంగ్లీష్)-1.25,10.30
బలగం -430

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1- కబ్జా -1.10,4.10,7.10,10.10
స్క్రీన్-2 - పాలానా అబ్బాయి పాలానా అమ్మాయి-2.10,7.50 -బలగం-5.00,10.40
స్క్రీన్-3- షాజమ్ ఫ్యూరీ ఆఫ్ ది గాడ్స్ (ఇంగ్లీష్)-10.50,1.45,7.35,10.30
స్క్రీన్-4- తు జాతిమే మక్కర్-(హిందీ) -12.10,6.10,9.40 - గనా -3.40

దేవి పాలనా అబ్బాయి పాలనా అమ్మాయి
నటరాజ్ షాజమ్
లలితామహల్ కబ్జా
విజయ్ బలగం

### విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి




మోపాల్(నిజామాబాద్‌రూరల్): విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావొద్దని, వారి దృష్టి అంతా చదువుపైనే కేంద్రీకరించాలని మంచిప్ప సర్పంచ్ ఇందూరి సిద్ధార్థ పేర్కొన్నారు. సోమవారం మంచిప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ లైన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ.. విద్యార్థులు వారి హక్కులు, విధులు తెలుసుకోవాలని సూచించారు. అవసరమైతే షీటీంలను ఆశ్రయించాలన్నారు. బాల్య వివాహాల పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ అజీమ్, షీటీఎం ఎస్సై స్రవంతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరూప, ఐసీపీఎస్ బాబూరావు, హెచ్ఎం గోపాలచారి, ఏఎస్ఎం సునీత, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)

Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

యం. మధుసూధన్ (ACO) : 9951027699
నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాంబాబ్ : 7997958181
ఆర్మూర్ శివ : 9848956776 & బాల్కొండ ప్రశాంత్ : 8919850800
బోధన్ వి. మల్లికార్జున (ACM) : 70955 23222
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899